# నాణ్యతకు మారుపేరు 'విజయ డెయిరీ'



సారంగాపూర్ శివారులోని నిజామాబాద్ విజయ డెయిరీ

- వినియోగదారులకు నాణ్యమైన పాల సరఫరా
- నిజామాబాద్ డెయిరీలో ప్రస్తుత సీజన్‌లో 9 వేల లీటర్ల పాల సేకరణ
- రోజుకు పాల ప్యాకెట్ల విక్రయాల ద్వారా రూ.1.50 లక్షల ఆదాయం
- అత్యధికంగా రూ.1.20 లక్షల పాలు ప్రభుత్వ గురుకుల, సంక్షేమ హాస్టళ్లకు సరఫరా
- 15 రోజులకొకసారి బిల్లుల చెల్లింపు
- పాల ఉత్పత్తిదారులను ప్రోత్సహించేందుకు సంక్షేమ పథకాలు అమలు
- ఈ ఏడాది లీటర్‌కు రూ.73 నుంచి రూ.80కి పెరిగిన పాలధర

నిజామాబాద్ రూరల్, డిసెంబర్ 8 : తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని అభివృద్ధిపరిచినట్లుగానే దానికి అనుబంధంగా ఉన్న పాడి పరిశ్రమ అభివృద్ధి పట్ల కూడా ప్రత్యేక చొరవ చూపుతున్నది. పాడి పరిశ్రమను ప్రోత్సహించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నది. ఇందులో భాగంగానే వినియోగదారులకు స్వచ్ఛమైన పాలు అందించే లక్ష్యంతో విజయ డెయిరీ ముందుకు సాగుతున్నది. ప్రైవేట్ డెయిరీల కన్నా తక్కువ ధరకు నాణ్యమైన పాలు వినియోగదారులకు విక్రయిస్తున్నది. విజయ డెయిరీకి చెందిన పాల కేంద్రంలో పాలు పోసే రైతులకు లీటర్‌కు రూ.4 ఇన్సెంటివ్ ఇవ్వడంతో పాటు పెళ్లికానుక, విద్యాకానుక వంటి తదితర సంక్షేమ పథకాలు కూడా అమలు చేస్తున్నది. అంతేగాకుండా ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి గేదె పాలు లీటర్‌కు రూ.73 నుంచి రూ.80 పెంచి ఇస్తున్నారు. గిట్టుబాటు ధర రావడంతో గేదెల పెంపకం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చేందుకు చిన్న, సన్నకారు రైతులు ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. విజయ డెయిరీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ కె.నందకుమారి, మేనేజర్ రమేశ్ పర్యవేక్షణలో పాల ఉత్పత్తిదారుల నుంచి పాలను సేకరించి తద్వారా తయారుచేసిన ప్యాకెట్లను క్రయవిక్రయాలు జరుపుతున్నారు.

**పాల విక్రయం ద్వారా రోజు రూ.1.50 లక్షల ఆదాయం**

ప్రస్తుతం పాల ఉత్పత్తి సీజన్ ఉన్నందున రోజుకు జిల్లాలో 9వేల లీటర్ల పాలను విజయ డెయిరీ కేంద్రాల ద్వారా సేకరిస్తున్నది. సేకరించిన పాలను సారంగాపూర్ వద్ద ఉన్న విజయ డెయిరీలో తయారు చేసిన పాల ప్యాకెట్లను డిస్ట్రిబ్యూటర్ల ద్వారా విక్రయిస్తున్నారు. పాల ప్యాకెట్ల విక్రయాల ద్వారా రోజుకు రూ.1.50 లక్షల ఆదాయం చేకూరుతున్నది. అంటే ఒక నెలలో పాల అమ్మకాల నుంచి రూ.45 లక్షల ఆదాయం లభిస్తున్నది. అత్యధికంగా రూ.1.20 లక్షల విలువ గల పాలను ప్యాకెట్ల ద్వారా ప్రభుత్వ గురుకుల పాఠశాలలు, కళాశాలలు, సంక్షేమ హాస్టళ్లకు సరఫరా చేస్తున్నారు.

ఇక మిగిలిన రూ.30వేలు విలువ గల పాలను ప్యాకెట్ల రూపంలో సివిల్ మార్కెట్‌లో అమ్మకాలు చేస్తున్నారు. ప్రభుత్వ హాస్టళ్లకు సివిల్ మార్కెట్‌లో విక్రయాలు జరిపేందుకు 5 వేల లీటర్ల పాలు అవసరమున్నది. మిగిలిన 4 వేల లీటర్ల పాలు హైదరాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో విజయ డెయిరీకి పంపిస్తున్నారు.

**ప్రస్తుతం పాల ధర లీటర్‌కు రూ.80 చెల్లింపు**

పాడీ రైతులకు గిట్టుబాటు కల్పించాలనే ఉద్దేశంతో తెలంగాణ సర్కార్ ఒక లీటర్ గేదె పాలలో 10 శాతం వెన్న ఉంటే ధర రూ.73 నుంచి 80కి పెంచి ఈ ఏడాది ఏప్రిల్ 1వ తేదీ నుంచి చెల్లిస్తున్నది. ఆవు పాలు అయితే లీటర్‌కు రూ.40 చెల్లిస్తున్నారు. విజయ డెయిరీ పాల కేంద్రంలో పాలు పోస్తున్న రైతులకు15 రోజులకొకసారి బిల్లులు చెల్లిస్తున్నారు. పాడి రైతుల బ్యాంకు ఖాతాల్లోనే బిల్లులకు సంబంధించిన డబ్బులు జమవుతున్నాయి.15 రోజులకొకసారి పాలు పోసిన రైతులకు రూ.65 లక్షలు చెల్లిస్తున్నారు.

**పాలు సురక్షితం కోసం 6 పాల శీతలీకరణ కేంద్రాలు**

జిల్లా వ్యాప్తంగా విజయ డెయిరీకి 6 వేల మంది పాడి రైతులు పాలు పోసేవారున్నారు. అయితే అన్‌సీజన్‌లో 2 వేల మంది పాడి రైతుల నుంచి మాత్రమే పాలను సేకరిస్తున్నారు. పాల ఉత్పత్తి సీజన్ సెప్టెంబర్ నుంచి ప్రారంభమవుతుంది. ప్రస్తుతం 3,800 మంది పాడి రైతులు పాలు పోస్తున్నారు. జిల్లాలో 120 పాల కేంద్రాలు ఉన్నాయి. ఈ కేంద్రాల ద్వారా సేకరించిన పాలు చెడిపోకుండా ఉండేందుకు ఆరు పాల శీతలీకరణ కేంద్రాలు ఏర్పాటు చేశారు. కోటగిరి, వర్ని, బోధన్, ఆలూర్, నవీపేట్, ధర్పల్లి మండల కేంద్రాల్లో పాల శీతలీకరణ కేంద్రాలున్నాయి. గ్రామాల్లోని పాల కేంద్రాల నుంచి సేకరించిన పాలను తమకు అందుబాటులో ఉన్న పాల శీతలీకరణ కేంద్రాలకు తరలిస్తారు. అక్కడి నుంచి సారంగాపూర్ శివారులోని విజయ డెయిరీకి పాలను తరలించి ప్యాకెట్లను తయారుచేస్తారు.

**సబ్సిడీపై పశువుల దాణా సరఫరా**

పాడి పశువులకు పోషకాహారంతో కూడిన దాణాను విజయ డెయిరీ అధికారులు పెంపకందారులకు సబ్సిడీపై సరఫరా చేస్తున్నారు. ఈ దాణా తినిపించడం ద్వారా పాల దిగుబడి పెరగడంతో పాటు వెన్నశాతం కూడా పెరుగుతుంది. తద్వారా పాడి రైతులకు ఆదాయం కూడా ఎక్కువగా సమకూరే అవకాశముంటుంది. పశువుల దాణా 50 కిలోల బ్యాగ్ ధర రూ.1150 ఉండగా పాడి రైతులకు రూ.750కి ఇస్తున్నారు.

**పెరుగు ఉత్పత్తి 200 లీటర్లు**

విజయ డెయిరీలో పాల ప్యాకెట్ల తయారీతో పాటు పెరుగును కూడా ఉత్పత్తి చేస్తున్నారు. ప్రస్తుతం రోజుకు 200 లీటర్ల పెరుగు ఉత్పత్తి చేసి విక్రయాలు చేస్తున్నారు.

**పాడి రైతులకు సంక్షేమ పథకాలు**

విజయ డెయిరీకి పాలు పోసే పాడి రైతులకు ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నది. పెళ్లీడుకొచ్చిన కూతురు, కొడుకు పెళ్లి జరిపించినప్పుడు పెళ్లికానుక పేరిట రూ.5వేలు సాయం అందిస్తున్నది. ఇప్పటివరకు 83 మందికి పెండ్లి కానుక అందించారు. అదేవిధంగా తన కుటుంబంలో ఎవరైనా మరణిస్తే అంత్యక్రియల ఖర్చు నిమిత్తం రూ.5వేలు చెల్లిస్తున్నారు. వైకుంఠధామం ఖర్చు కోసం 36 మందికి రూ.5 వేల చొప్పున ఆర్థిక సాయమందించారు. 10వ తరగతిలో 9 జీపీఏ కన్నా ఎక్కువ వచ్చిన పాడి రైతు పిల్లలకు విద్యాకానుక పేరిట వెయ్యి రూపాయలు ప్రోత్సాహకంగా ఒకరికి అందించారు. ఇలాంటి ప్రోత్సాహకాలు అందిస్తున్నందున పాడి రైతులు పాడి పశువుల పెంపకం పట్ల ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు.

### పాడి పరిశ్రమ అభివృద్ధికి కృషి

జిల్లాలో పాడి పరిశ్రమ అభివృద్ధి కోసం సిబ్బందితో కలిసి సమిష్టి కృషి చేస్తున్నాం. పాడి రైతులకు ప్రభుత్వం కూడా తగిన ప్రోత్సాహం, పలు సంక్షేమ పథకాలు అందిస్తున్నందున పశువుల పెంపకంపై ఆసక్తి చూపుతున్నారు. జిల్లా వ్యాప్తంగా ఆరు పాల శీతలీకరణ కేంద్రాల పరిధిలో ఉన్న ఆరుగురు సూపర్‌వైజర్లు సిబ్బందితో కలిసి పాల సేకరణ పెంపొందించడంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పాలు పోసిన రైతులకు ప్రతి 15 రోజులకొకసారి బిల్లులు చెల్లిస్తున్నారు.

**-డాక్టర్ కె.నందకుమారి,**
**డిప్యూటీ డైరెక్టర్, నిజామాబాద్ విజయ డెయిరీ**

# సింగీతం రిజర్వాయర్‌కు బుంగ

**ఇసుక బస్తాలు వేసి పూడ్చిన ఆయకట్టు రైతులు**

నిజాంసాగర్, డిసెంబర్ 8: మహ్మద్‌నగర్ మండలంలోని సింగీతం రిజర్వాయర్ కట్టకు గురువారం రాత్రి బుంగ పడడంతో రిజర్వాయర్ నుంచి సాగు నీరు వృథాగా వెళ్తున్నది. విషయం తెలుసుకున్న ఆయకట్టు రైతులు శుక్రవారం ఉదయం ఇసుక బస్తాలను అడ్డుగా వేసి బుంగను పూడ్చివేశారు. రిజర్వాయర్‌లో ప్రస్తుతం నీరు పుష్కలంగా ఉన్నదని, దీంతో ఆయకట్టు కింద సుమారు 800 ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉన్నదన్నారు. రిజర్వాయర్‌కు బుంగ పడడంతో ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు. నీటి పారుదల శాఖ అధికారులు స్పందించి బుంగ పూడ్చివేత కోసం శాశ్వత పనులు చేపట్టాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.



బుంగను పూడ్చివేస్తున్న రైతులు

# యువకుడిపై చిరుత దాడి

బాన్సువాడ, డిసెంబర్ 8 : యువకుడిపై చిరుత దాడి చేసిన సంఘటన బీర్కూర్ మండలం బరంగేడ్గి గ్రామంలోని మంజీర పరీవాహక ప్రాంతంలో శుక్రవారం చోటు చేసుకున్నది. గ్రామానికి చెందిన వడ్ల విజయ్‌కుమార్ రోజు మాదిరిగానే పొలం పనులు చేసుకుంటుండగా చిరుత పులి దాడి చేసింది. దీంతో విజయ్ కుమార్ కాళ్లకు గాయాలు అయ్యాయి. చిరుత దాడి చేయడంతో విజయ్ కేకలు వేశాడు. దీంతో చుట్టుపక్కల రైతులు అక్కడి చేరుకోవడంతో చిరుత పారిపోయింది. తృటిలో ప్రాణపాయం తప్పిందని గ్రామస్తులు తెలిపారు. స్వల్పం గాయాలైన వడ్ల వడ్ల విజయ్ కుమార్‌ను చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో బాన్సువాడ ఏరియా దవాఖానకు తరలించారు.

# గుర్తు తెలియని బాలిక మృతదేహం లభ్యం

మెండోరా, డిసెంబర్ 8 : మండలంలోని సోన్ బ్రిడ్జి వద్ద గోదావరిలో గుర్తు తెలియని బాలిక మృతదేహం (సుమారు 10 నుంచి 14 సంవత్సరాలు) లభ్యమైంది. ఏసీపీ జగదీశ్ చందర్ తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. బాలిక మృతదేహాన్ని తెలుపు రంగులో ప్లాస్టిక్ సంచిలో కట్టి బ్రిడ్జిపై నుంచి గోదావరి నది ఒడ్డుకు విసిరేశారు. శుక్రవారం కావడంతో గంగానదిలో పూజలు చేసుకొని తెప్పలు వదలడానికి వచ్చిన భక్తులకు దుర్వాసన రావడంతో డయల్ 100 సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న మెండోరా పోలీసులు సంచిలో బాలిక మృదేహాన్ని గుర్తించారు. దీంతో ఉన్నతాధికారులకు సమాచారమందించడంతో ఏసీపీ జగదీశ్‌చందర్, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సైలు శ్రీనివాస్ యాదవ్, గోపి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. బాలిక మృతదేహం వద్ద ఆనవాళ్ల కోసం పరిశీలించారు. అనంతరం బాలిక మృతదేహాన్ని జిల్లా దవాఖానకు తలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



బాలిక మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

# 12న పెన్షన్ అదాలత్

నిజామాబాద్ స్పోర్ట్స్, డిసెంబర్ 8 : పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పెన్షన్ అదాలత్ నిర్వహిస్తున్నటు రీజినల్ పీఎఫ్ కమిషనర్-1 గణేశ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 12 వ తేదీన ఉదయం 11.00 నుంచి 11.40 వరకు ఫిర్యాదులు స్వీకరిస్తామన్నారు. ఫిర్యాదుదారులు Webex వెబ్‌సైట్ లో మీటింగ్ నంబర్ 2640 463 5391, పాస్‌వర్డ్ enf1234 ఉపయోగించి కాన్ఫరెన్స్‌లో పాల్గొనవచ్చని సూచించారు.


## నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

**CHANGE OF NAME**

★I,SHABANA BEGUM W/o. MOHAMMED ZIYAUDDIN SIRAJODIN (Old Name) R/o. H.No.1-4-494/1, PMH Colony, Kamareddy (V&M) Dist. T.S. I Have Changed My Husband Name as SHABANA BEGUM W/o. MOHAMMED ZIYAUDDIN ( Newname).
NTZ-318543

**CHANGE OF NAME**

★I, MOHAMMED ZIYAUODDIN SIRAJODIN, R/o. H.No.1-4-494/1, PMH Colony, Kamareddy (V & M) Dist. T.S. I have Changed my name In my son Passport as MOHAMMED ZIYAUODDIN SIRAJODIN (Old Name) as MOHAMMED FARHANUDDIN S/o. MOHAMMED ZIYAUDDIN (New Name) As per his Aadhar & SSC.
NTZ-318545

**CHANGE OF NAME**

★I,MOHAMMED ZIYAUODDIN SIRAJODIN S/o MOHAMMED SIRAJODIN (Old Name) R/o. H.No.1-4-494/1, PMH Colony, Kamareddy (V & M) Dist. T.S. I have changed my Name as MOHAMMED ZIYAUDDIN S/o. MOHAMMED SIRAJODDIN (New Name)
NTZ-318543

**CHANGE OF NAME**

★I, SAHEBA MUSKAAN D/o MOHAMMED ZIYAUODDIN SIRAJODIN (Old name), R/o.H.No.1-4-494/1, PMH Colony, Kamareddy (V & M) Dist. T.S. I have Changed Myname as SAHEBA MUSKAN D/o. MOHAMMED ZIAUDDIN (New Name) as Per my Aadhar & SSC
NTZ-318545

**CHANGE OF NAME**

★I, MUTTAYYAGARI MUTYAM S/o. MUTTAYYAGARI VENKATAIAH (Old Name) R/o. H.No.3-4-92, Gambhiraopet (V&M), RajannaSiricilla (Dist.) Shall Hence forth be Known As MUTHAIAH GARI MUTHYAM S/o. MUTHAIAH GARI VENKATAIAH (New Name) For Fresh Passport.
NTZ-318546

**CHANGE OF NAME**

I, **KANDLI NARSAIAH,** H.No.9-36, Uploor, (M) Kammarpally, (D) Nzb. Changed my Surname/Name As **LOKINI NARSAIAH, S/o. LOKINI CHINNAIAH**

**CHANGE OF NAME**

I, **KANDLI SAIRANI** H.No.9-36, Uploor, (M) Kammarpally (D) Nzb. Changed My Surname/ Name as **LOKINI SAIRANI W/o.LOKINI NARSAIAH**

**WANTED**

★**రామకృష్ణ గ్రూపు (A.P, న్యూఢిల్లీ No.1)** శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబికేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 9281452762, 9515108830.
NT-314474

**WANTED**

★**త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు** వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-314356

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.